షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 241 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 9 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-




# విలువలు దాటితే మేము దాటుతాం

- జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- కొంతమంది జర్నలిస్ట్‌లు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారు
- జర్నలిస్ట్‌లు హద్దులు దాటి వ్యవహరించకూడదు
- "కొంతమంది జర్నలిస్టులు చీఫ్ మినిస్టర్‌ను చీప్ మినిస్టర్ అంటూ కుర్చీకు ఉన్న గౌరవం పొగొడుతున్నారు
- అక్రిడిటేషన్ విషయంలో ఈసారి కచ్చితంగా నిబంధనలు ఉంటాయి
- జర్నలిస్ట్‌లకు పార్లమెంటరీ పార్టీ వ్యవస్థలో చాలా గౌరవ మర్యాదలు ఉంటాయి.



హైదరాబాద్

జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఈరోజు (ఆదివారం) రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇళ్ల పట్టాలను జర్నలిస్టులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కొంతమంది జర్నలిస్ట్‌లు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్ట్‌లు హద్దులు దాటి వ్యవహరించకూడదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు. "కొంతమంది జర్నలిస్టులు చీఫ్ మినిస్టర్‌ను చీప్ మినిస్టర్ అంటూ కుర్చీకు ఉన్న గౌరవం పొగొడుతున్నారు. వ్యక్తి నచ్చక పోవచ్చు వ్యవస్థలో గౌరవప్రదమైన పదవికి విలువ ఇవ్వాలి. - మిగతా3లో



## వరదలపై రాజకీయం సరికాదు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- నిత్యావసరాల పంపిణీ, పునరావాస కార్యక్రమాలపై ఆరా
- "ప్రకృతి వైపరిత్యాలు వంటి విపత్కర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి
- ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలి
- తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అడ్వాన్స్ డిజాస్టర్ ఫండ్ కింద రూ.1,300 కోట్లు పంపింది
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్నేరు వరద బాధితులకు అండగా ఉంటాయి.




## గుజరాత్ గ్రామాల్లో కలకలం

- పిల్లలతో సహా 12 మంది తీవ్ర జ్వరంతో మృతి
- జ్వరం, జలుబు, దగ్గు, న్యుమోనియా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో రోగులు
- రోగం ఏమిటన్నది డాక్టర్లు సైతం గుర్తించలేకపోతున్నట్లు ఆ గ్రామస్తులు ఆరోపణ

# కొండంత సాయం

- కాంగ్రెస్ కీలక నిర్ణయం..
- వరద బాధితులకు ఊహించని విరాళం
- భారీ వర్షాలతో అతలాకుతలమైన ఖమ్మంను ఆదుకోవడానికి కాంగ్రెస్ కొండంత సాయం
- వరద బాధితుల కోసం రెండు నెలల జీతాన్ని ఇవ్వాలని ప్రజాప్రతినిధుల నిర్ణయం
- పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలు కార్పోరేషన్ల చైర్మన్లు కూడా



హైదరాబాద్/ఖమ్మం

ఎగిరిపోయిన పైకప్పులు, కూలిన గోడలు, కొట్టుకుపోయిన ఇళ్లు..! ఖమ్మంలో మున్నేరు విలయంతో ఎటుచూసినా విషాద గాథలే..! ఏ వీధిలో తిరగాలన్నా అంతా బురదే..! ఏ ఇంట్లో చూసినా మట్టికొట్టుకున్న వస్తువులు, దుస్తులే..! కొందరికి ఇవీ లేవు. ఆయా ప్రాంతాల్లో ఏ ఇల్లాలిని కదిలించినా కన్నీరే. మున్నేరు ఉగ్రరూపం దాల్చి 36 అడుగుల మేర ప్రవహించడంతో నది తీరాన ఉన్న ప్రాంతాల్లో వేల ఆవాసాలు నీట మునిగాయి. ఇలా ఒకటా రెండా ఎటు చూసినా హృదయాలను కదిలించే దృశ్యాలే!. ఇప్పుడిప్పుడే అటు మున్నేరు కాస్త శాంతించగా.. ఇటు ఖమ్మం నగర వాసులు - మిగతా3లో



## ఈడీ తనిఖీలు.. రూ. 6.5 కోట్ల విలువైన బంగారం పట్టివేత

- భారీ నగదు, పలు డాక్యుమెంట్లను సైతం ఈడీ అధికారుల స్వాధీనం
- ఢిల్లీ వేదికగా జరిగే తమ విచారణకు హాజరు కావాలని స్వపన్‌కు సమన్లు జారీ



## కూల్చి వేతలకు చెక్ పెట్టనుందా?

- ప్రజా వ్యతిరేకతతో హైడ్రా కీలక ప్రకటన..
- ఎలాంటి సమాచారం లేకుండా, కనీసం ఇంట్లోని సమాను తీసుకునే సమయం ఇవ్వకుండా ఇండ్లు కూల్చివేస్తుండటంతో పేదలు, మధ్య తరగతి వర్గాల నుంచి వ్యతిరేకత
- ఆల్రెడీ నివాసం ఉంటున్న గృహాలను కూల్చం. కొత్త నిర్మాణాలు మాత్రమే కూలుస్తున్నామని వివరణ
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న నిర్మాణాలు స్థలాలు ఇకపై కొనవద్దని హైడ్రా సూచించింది.

# కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు

- రేవంత్‌ను చూసి ఊసరవెల్లులు కూడా సిగ్గుపడుతున్నాయి..
- హరీశ్‌రావు సైటెర్లు
- ఈ 9 నెలల కాలంలోనే 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు
- నీ పాలన ఎలా ఉందంటే ఎన్నికల ముందు ఒక మాట, కుర్చీ ఎక్కిన తర్వాత ఒక మాట




హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఈ 9 నెలల కాలంలోనే 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డిని చూసి ఊసరవెల్లులు కూడా సిగ్గుపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పాలనలో ఈ రోజు వరకు 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. లిస్ట్ అడిగితే గంటలో పంపించాను.. అయినా ఆదుకోలేదు.. స్పందించలేదు. నీ పాలన ఎలా ఉందంటే ఎన్నికల ముందు ఒక మాట, కుర్చీ ఎక్కిన తర్వాత ఒక మాట, బడ్జెట్‌లో ఒక మాట, పార్లమెంట్ ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ఒక మాట.. పూటకో మాట మాట్లాడుతున్నావ్. పొద్దు తిరుగుడు పువ్వు కంటే వేగంగా మారుతున్నవ్. ఊసరవెల్లులు కూడా నిన్ను చూసి సిగ్గుపడుతున్నాయి. ఎన్నికల ముందు ఏం చెప్పవ్.. అప్పులు తెచ్చుకోండి డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నావ్.. కుటుంబానికి ఒక్కరికే చేస్తా అని చెప్పలేదు కదా..? అని హరీశ్‌రావు నిలదీశారు. ఎన్నికలు అయిపోయాక మాట్లాడుతూ.. ఒక సంవత్సరం కడుపు కట్టుకుంటే రూ. 49 వేల కోట్ల రుణాలు మాఫీ చేసేస్తా అన్నవ్. మరి ఎందుకు కోతలు పెడుతున్నావ్.. కేబినెట్ మీటింగ్ అయ్యాక నీవే ప్రెస్ మీట్ పెట్టి రూ. 31వేల కోట్లు 41 లక్షల మంది రైతులకు మాఫీ చేస్తా అన్నవ్. బడ్జెట్‌లో చూస్తే రూ. 26 లక్షల కోట్లు - మిగతా3లో

# బునాధిగాని కాల్వను పూర్తి చేసి గోదావరి జలాలు అందించాలి

ఈనెల 10,11 న నిర్వహించే మోటార్ సైకిల్ యాత్రలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయండి
సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 07:** పునాది గాని కాల్వను పూర్తి చేసి గోదావరి జలాలను అందించాలని అడ్డ గూడూరు మండల సిపిఎం కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ అన్నారు. అడ్డ గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ... గత రెండు దశాబ్దాలుగా అడ్డ గూడూరు ప్రాంత ప్రజలకు సాగు నీరు తాగు నీరు అందించడంలో అలాగే బునాది గాని కాలువను పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనేక దశాబ్దాలుగా పునాదుగాని కాలువను ఎన్నికల సమయంలో మేం గెలవగానే పునాది గాని కాలువ ను తెచ్చే బాధ్యత మాదని మాటలు చెప్పుడం తప్ప కాలువను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 98 కిలోమీటర్ల పొడవున ప్రారంభమైన బునాధిగాని కాల్వ పనులు నేటికి నత్తనడకన నడుస్తున్నాయి తప్ప కాల్వను పూర్తి చేయడంలో అధికారులు పూర్తిగా నిమ్మకు నీరెత్తినట్టు గా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే బునాధిగాని కాల్వ పనులు ప్రారంభించి అడ్డ గూడూరు ప్రాంత ప్రజలకు సాగు నీరు అందించాలన్నారు ఈనెల 10 11 వ తేదీలో ప్రారంభించే మోటార్ సైకిల్ యాత్ర లో రైతులు స్వచ్ఛందంగా పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిత్తలూరి మల్లయ్య వల్లంభట్ల శ్రీనివాస్ గూడెపు ఎల్లయ్య శ్రీను స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబర్ 8 :**జర్నలిస్టు డే పురస్కరించుకుని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వైఎస్ఎన్ గార్డెన్ లో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ అధ్యక్షత ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జనార్ధన్ తో పాటు ఆ కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడం అట్టడుగున పడి వున్న ప్రజా సమస్యలను వెలికితీయడం సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకపోవటం జర్నలిస్టుల విధి అని ఆ కర్తవ్యాన్ని మరింత దృఢంగా ముందుకు తీసుకెళ్లాలని జర్నలిస్టులను కోరారు. ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ఎన్నో విధాలుగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేస్తున్నప్పటికీ ప్రజలు పోరాడుతున్నప్పటికీ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహించిందని నేటి కాంగ్రెస్ కూడా మాటలతో కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా యుద్ధ ప్రాతిపదికన ప్రకటించాలని ఆలేరు రైల్వే గేట్ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం ఆలేరు పెద్దవాగు బ్రిడ్జి పునర్నిర్మాణం తదితర మేజర్ సమస్యలను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అంతకుముందు ఆలేరులోని సీనియర్ జర్నలిస్టు కర్రె రాములుకు ఇటీవల మరణించిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణ రెడ్డికి వరద బీభత్సం లో ప్రాణాలు కోల్పోయిన వారికి బూటకపు ఎన్ కౌంటర్ లో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కో-కన్వీనర్లు మొరిగాడి చంద్రశేఖర్ చెక్క వెంకటేష్ పద్మ సుదర్శన్ కిమిడి ఉప్పలయ్య కామిటికారి అశోక్ పద్మ సుదర్శన్ సముద్రాల సత్యం వంగపల్లి అంజయ్య స్వామి బాంబే రవి ఎండి సలీం తుంగ కుమార్ చౌడబోయిన కనకయ్య ఇక్కిరి సహదేవ్ తో పాటు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అడ్డ గూడూరులో ఎస్ వి ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు "విగ్రహ దాత" బాలెంల సైదులు దంపతులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 08:** గణపతి నవరాత్రులను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్ వి ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద విగ్రహ దాత కాంగ్రెస్ నాయకులు బాలెంల సైదులు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండలం తో పాటు అన్ని గ్రామాలలో ఉన్న ప్రధాన కూడళ్లలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు మండపాలకు ప్రత్యేక అలంకరణలు చేసి మండపాల్లో ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. పలుమండపాలలో ఉత్సాహ కమిటీ సభ్యులతో పాటు ప్రజా ప్రతినిధులు ప్రజలు గణనాధుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు

## మెట్ పల్లి మినీ స్టేడియంలో జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ప్రారంభం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 08:** జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారి డాక్టర్ కె రవికుమార్ ఆదివారం ప్రారంభించారు అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుండి క్రీడల పట్ల దృష్టి సారించి నైపుణ్యం మెరుగు పరుచు కోవాలని కోరారు గెలుపు ఓటములను సహజంగా తీసుకొని మరోసారి ప్రయత్నం చేయాలని కోరారు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్రీడలకు అత్యధిక నిధులను కేటాయించడం అభినందనీయమని అన్నారు మెట్ పల్లి మినీ స్టేడియంలో పోటీలకు బాల బాలికలు 680 మంది క్రీడాకారులు పాల్గొన్నారు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు . ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జి.రాందాస్ ఫిజికల్ డైరెక్టర్ సీనియర్ ఆల్ రౌండర్ గంగాధర్ అంజయ్య ఉపాధ్యక్షులు కోశాధికారి బైక్ యేని కొమురయ్య అసోసియేషన్ మెంబర్స్ కార్తీక్ శంకర్ అశోక్ శ్రీలత అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ లో గదుల నిర్మాణానికి చెరో లక్ష సహాయం చేసిన రేగుంట రాజేంద్రప్రసాద్ వనతడుపుల రవికుమార్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 08:** జగిత్యాల జిల్లా కోరుట్ల లోని ఐ బి గెస్ట్ హౌస్ సమీపంలోని గల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో కొత్తగా నిర్మిస్తున్న తరగతి గదుల నూతన భవన నిర్మాణానికి శ్రీ సరస్వతీ శిశు మందిరం పూర్వ విద్యార్థి కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రేగుంట రాజేంద్ర ప్రసాద్ ప్రభుత్వ ఉపాధ్యాయులు వనతడుపుల రవి కుమార్ లు పాఠశాల అభివృద్ధికి గాను చెరో లక్ష రూపాయలు ఆర్థిక సహకారం అందించారు పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకుంటూ స్కూల్ కమిటీ సభ్యులు గాండ్ల చంద్రమోహన్ కు చెక్కు అందించారు ఈ కార్యక్రమంలో భీమ నాతి రాజ గంగారాం అందె శివప్రసాద్ ఎలిమెళ్ళ మనోజ్ కుమార్ నీలి శ్రీనివాస్ కొండ బత్తిని అమర్ నాథ్ స్కూల్ కమిటీ సభ్యులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మల్లాపూర్ మండలంలో కొలువు తీరిన గణనాథులకు భక్తి శ్రద్ధలతో పూజలు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 07:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాల కాలనీలలో గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా గణనాథులు మండపాల్లో కొలువు తీరారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ రూపాలలో ఉన్న వినాయకులను ప్రతిష్ఠించి అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో చిన్న పిల్లలు యువకులు ఉత్సాహం తో భక్తులు పూజలు చేస్తున్నారు. వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళ పాయసం,లడ్డు చేసి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం తమకున్న అన్ని విఘ్నములు పోయి విజయాలు సాధించాలని విఘ్నేశ్వరుని వేడుకున్నారు. పూజ కార్యక్రమం పూర్తయ్యాక భక్తులకు తీర్థ ప్రసాదాలు ఉండ్రాళ్ళ పాయసాన్ని పంపిణీ చేశారు.

## శ్రీకృష్ణ జ్యూవెలరీ సమీపంలో అన్నదానం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబర్ 8:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు శ్రీకృష్ణ జ్యూవెలరీ సమీపంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల్లో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పిఈటి పూసలోజు కృష్ణ మాట్లాడుతూ డిజెలతో భక్తిని చెడగొట్టకుండా భక్తి శ్రద్ధలతో పండుగ వాతావరణంలో దైవభక్తి తో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటేల్ వంశీ రెడ్డి బ్రమనాత్ నరేందర్ శ్రీనాథ్ నాగరాజు మధు విప్లవ్ చింతకింది కృష్ణ గంగదారి శ్రావణ్ కుమార్ సతీష్ నరేష్ లాలు నాయక్ ఆనంద్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఐ హెచ్ టి లో సీటు సాధించిన టంగుటూరు విద్యార్థి చింతకింది వినయ్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబర్ 8:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన చింతకింది వినయ్ హైదరాబాద్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ (ఐ ఐ హెచ్ టి)లో సీటు సాధించారు. ఐ ఐ హెచ్ టి దేశంలో వారణాసి సేలం గువహటి జోద్ పూర్ భార్గర్ శాంతి పూర్ వేంకటగిరి గడగ్ చంప్పా కన్నూర్ లలో మాత్రమే యూనివర్సిటీలు ఉన్నాయి. ఈ సంవత్సరమే హైదరాబాద్ లో ఐ ఐ హెచ్ టి ప్రారంభ బ్యాచ్ లో 60 సీట్లలో వినయ్ సీటు సాధించడం గర్వకారణమని టంగుటూరు గ్రామస్తులు కొనియాడారు. సీటు రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్లు చింతకింది వినయ్ పేర్కొన్నారు.

## మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రామగుండం రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబరు 08:** మహాదేవ్ పూర్ మండల ప్రెస్ క్లబ్ ఆవరణలో గౌరవ అధ్యక్షులు బి రామారావు జిల్లా నాయకులు వెంకటేష్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమక్షంలో అధ్యక్షులు రామగుండం రాజేంద్ర ప్రసాద్ ను మండల పాత్రికేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమంపై కృషి చేస్తానని ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు లాంటి పథకాలు జర్నలిస్టులకు అందించేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మండల పాత్రికేయుల అభ్యున్నతకై శాయశక్తులా ప్రయత్నిస్తానని తనపై నమ్మకంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షుని బాధ్యత అప్పగించినందుకు మండల పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు . అలాగే బుధవారం రోజున కాళేశ్వరంలో కార్యవర్గ సభ్యుల ఎన్నుకోవడం తోపాటు నూతన కార్యవర్గానికి సన్మానం జిల్లా రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లు బన్సోడ రామారావు జిల్లా నాయకులు వెంకటేష్ ఎస్ కే మిన్ను భాయ్ హెూలీ హైదర్ శశాంక్ రేవెల్లి నాగరాజు అయిత రాజిరెడ్డి కామీడీ భాస్కర్ రెడ్డి తూటి చర్ల దుర్గయ్య సాటేపురి అనిల్ శ్రావణ్ మోతే సాంబయ్య ఎస్కే దిన్ అన్వర్ భాస్కర్ మహేష్ సయ్యద్ మన్వర్ సాగర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## చౌళ్ల రామారంలో కూలిన ఇండ్లను పరిశీలించిన అధికారులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామంలో ఇటీవల వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలించిన అధికారులు తహశీల్దార్ శేషగిరిరావు ఎంపీడీవో శంకరయ్య కూలిన ఇండ్ల నివేదికను తయారుచేసి ఉన్నాతాధికారులకు పంపిస్తామన్నారు. బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉపేందర్ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 సోమవారం 9 సెప్టెంబర్ 2024

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 08** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం ఆయన పాత్రికేయులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ మాదక ద్రవ్యాలకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో యువత గంజాయి డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారము అవుతుందని అన్నారు. నేడు ప్రపంచం మొత్తం కూడా మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కోరుట్ల నియోజకవర్గంలో సైతం మత్తు పదార్థాల వినియోగం పెరిగిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్తు పదార్థాల నియంత్రణ కోసం ప్రత్యేక దృష్టి సారించి వినియోగించు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు మత్తు పదార్థాల విషయంలో ప్రజల్లో చైతన్యం మరింత రావాలని యువతలో కూడా మార్పు రావాలని అప్పుడే మత్తు పదార్థాల వినియోగ నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. సంబంధిత విభాగాల అధికారులు సైతం మత్తు పదార్థాల నివారణపై మరింతగా దృష్టి సారించాలని కోరారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను మరింతగా చైతన్యం చేయాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా జరిగే నష్టాలను వివరించాలని కోరారు. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జన ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు.

## ప్రకృతి లిక్కర్ మార్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





**షణ్ముఖ వెలుగు ఉప్పల్ ప్రతినిధి సెప్టెంబరు 08:** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగ ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ లో ఉన్న ప్రకృతి లిక్కర్ మార్ట్ లో యాజమాన్యం ఏర్పాటు చేసిన గణపతి ఘనంగా పూజలు అందుకుంటున్నారు. ఆదివారం ప్రకృతి లిక్కర్ మార్ట్ యాజమాన్యం కుటుంబ సభ్యులు గణపయ్యకు మంగళ హారతులు పూలు కొబ్బరి కాయలు నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకృతి లిక్కర్ మార్ట్ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గణపతిని దర్శించుకుని మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దర్శన్ గౌడ్ దయానంద్ గౌడ్ వెంకటేష్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్ శ్యామ్ ప్రసాద్ చారి రవి కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి హాని



## కలగ కుండా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 08:** వినాయక చవితి పురస్కరించుకొని మెట్ పల్లి పాత బస్టాండు వద్ద మెట్ పల్లి పట్టణ వ్యాపారి ముత్యపు రమేష్ పట్టణ గ్రామీణ ప్రజలకు పర్యావరణ పరిరక్షణ ఉద్దేశ్యంతో ఎనిమిది వందల మట్టి గణపతి విగ్రహాలను లను పంపిణీ చేశారు. ఆయన గత మూడు సంవత్సరాలుగా స్వచ్ఛందంగా పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ముత్యపు రమేష్ ముత్యపు విశ్వనాథం కోట గంగా జీవన్ మహాజన్ శివకుమార్ గణేష్ మామిడి శ్రీనివాస్ చాడ చందు కోట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫిజియో థెరపీ డే వేడుకలు




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 08:** మెట్ పల్లి లో ఆదివారం ఫిజియోథెరపీ డే సందర్భంగా భగినీ నివేదిత సేవా సమితి వారికి ఒక్క రోజుకు అయ్యే ఖర్చును అందజేశారు దానితో సహా అందరికీ పండ్లు ఫలాలు పంపిణీ చేశారు
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ లు వి.అశోక్ శివ పి గంగాధర్ అజీమ్ ఎండి యాకూబ్ ఎం ప్రశాంత్ మహ్మద్ అజారుద్దీన్ పి హరీష్ మహిళా ఫిజియో థెరపిస్టులు రమ్య లక్ష్మి భావన తబస్సుం మనీషా దీపిక తదితరులు పాల్గొన్నారు

## క్యాతనపల్లి ఆర్ ఆర్ నగర్ లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



**షణ్ముఖ వెలుగు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతినిధి సెప్టెంబరు 08:** ందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ 9 వ వార్డు ఆర్ ఆర్ నగర్ గణేష్ మండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రోడ్డు నెంబర్ 1 నుండి బాజా భజంత్రీలు తో వినాయకుణ్ణి ఊరేగింపు గా గణేష్ మండపానికి తీసుకొచ్చి వేద పండితులతో మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రతిష్ఠాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు మొదటి

## నూతన పిసిసి అధ్యక్షుని నియామకాన్ని హర్షిస్తూ మెట్ పల్లి జాతీయ రహదారి పై బాణాసంచా పేల్చి సంబరాలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 08:**కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై నూతనంగా ఎన్నికైన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకాన్ని స్వాగతిస్తూ పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి మిఠాయి పంపిణీ చేపట్టారు
ఇట్టి నియామకానికి కృషి చేసిన ఎఐసిసి నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కొమిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్ఠానం బీసీలకు పిసిసి అధ్యక్షునిగా నియామకాన్ని స్వాగతిస్తూ భవిష్యత్తులో బీసీలకు పార్టీ పరంగా ప్రభుత్వపరంగా పెద్దపీట వేయాలని కోరారు
ఈ సంబురాల్లో మాజీ పట్టణ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు సేవాదళ్ జిల్లా కార్యదర్శి గంగోని బాలయ్య రైతు జిల్లా నాయకులు మాసం సత్యనారాయణ మెట్ పల్లి 7వ వార్డు ఇన్చార్జి జాకీర్ రైతు నాయకులు పుదుకరపు ఈశ్వర్ రెడ్డి యువ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన నూతన పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 08:** తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని నూతనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శ్రీధర్ బాబు ను మర్యాదగా పూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి రోహన్ రెడ్డి టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది

## బలవంతపు వసూళ్ల కోసం దుండగులు యత్నం



**న్యూఢిల్లీ:** క్లబ్ యజమాని నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసేందుకు కొందరు దుండగులు ప్రయత్నించారు. క్లబ్ వద్దకు వచ్చిన సాయుధులు అక్కడున్న బౌన్సర్లను మోకాలుపై కూర్చొవాలని బెదిరించారు. ఆ తర్వాత క్లబ్‌లోకి వెళ్లారు. ఎవరూ లేకపోవడంతో ఆగ్రహంతో ఓనర్‌ను తిట్లారు. ఆ క్లబ్ బయట గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. గురువారం అర్ధరాత్రి వేళ ఈశాన్య ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో ఉన్న కాంచ్ క్లబ్ వద్దకు ముగ్గురు సాయుధులు వచ్చారు. గన్ తీసిన ఒక వ్యక్తి మహిళతో సహా ఇద్దరు బౌన్సర్లను మోకాలుపై కూర్చోవాలని బెదిరించాడు. పైకి లేస్తే వారి తలపై కాల్చివేస్తానని హెచ్చరించారు. కాగా, మరో ఇద్దరు వ్యక్తులు ఆ క్లబ్‌లోకి వెళ్లారు. యజమానిని బెదిరించి డబ్బులు వసూలు చేయాలని భావించారు. అయితే క్లబ్ లోపల ఎవరూ లేకపోవడంతో బయటకు వచ్చారు. ఓనర్‌ను తిడుతూ క్లబ్ వద్ద గాల్లోకి కాల్పులు జరిపారు. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ క్లబ్ వద్దకు చేరుకున్నారు. అక్కడున్న సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. నిందితుల్లో ఒకరిని ఘజియాబాద్‌కు చెందిన షారుక్‌గా గుర్తించి అరెస్ట్ చేశారు. మిగతా నిందితుల కోసం వెతుకుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. కాగా, సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస.. ఆరుగురు మృతి



ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. జిరిబామ్ జిల్లాలో ఆరుగురు మృతి చెందారు. శనివారం ఉదయం ఓ వ్యక్తిని నిద్రలోనే కాల్చి చంపారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. కాల్పులు కూడా చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మరో ఐదుగురు సాయుధులు ప్రాణాలు కోల్పోయినట్లు మణిపూర్ పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు చూరాచాంద్‌పూర్‌లో మిలిటెంట్లకు చెందిన మూడు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేశాయి. బిష్ణుపూర్ జిల్లాలో రాకెట్ దాడులను ఇక్కడ్నుంచే చేపట్టినట్లు తెలుస్తోంది. రాకెట్ దాడుల్లో ఓ వృద్ధుడు ప్రాణాలు కోల్పోగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. తొలి రాకెట్ దాడి తెల్లవారుజామున 4.30 గంటలకు ట్రోంగ్లావ్‌బిలో చోటు చేసుకుంది. ఈ దాడిలో రెండు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. రెండో దాడి మ. 3 గంటలకు మొయిరంగ్‌లోని మాజీ సీఎం మైరెంబమ్ కొయిరెంగ్ నివాస ఆవరణలో జరిగింది. రాకెట్‌కు అమర్చిన బాంబులు పేలడంతో వృద్ధుడు మృతి చెందాడు. ఈ పరిణామాల నేపథ్యంలో చూరాచాంద్‌పూర్‌లోని మువాల్‌సంగ్, లైకా మువాల్సు గ్రామాల్లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి మూడు బంకర్లను కూల్చేశారు పోలీసులు.

## కోరుట్ల మున్సిపాలిటీలో మట్టి గణపతులు పంపిణీ ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 08:** జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపాలిటీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా శనివారం గణేష్ ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దంపతులు అన్నం లావణ్య అనిల్ లు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గణేష్ భగవాన్ ని వేడుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మట్టి గణపతులు ను మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ లతో పాటు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అధికారులు సిబ్బంది ప్రజలకు ఉచితంగా పంపిణీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సానిటరీ ఇన్స్ పెక్టర్ అశోక్ కుమార్ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ పుప్పాల ప్రభాకర్ బలిజ రాజారెడ్డి ఎలిసెట్టి భూమా రెడ్డి మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వెండి వినాయక విగ్రహం ఊరేగింపు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి నివాసం నుండి మంగళ వాయిద్యాలతో వాసవి గార్డెన్ కు తీసుకువచ్చిన వెండి వినాయకునికి పాలాభిషేకం సువర్ణ పుష్పార్చన అష్టోత్తరం సాయంత్రం ఊంజల సేవ కార్యక్రమాలను నిర్వహించారు కార్యక్రమాలను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్ కార్యదర్శి ఎల్మీ రవి కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ చిట్టి మిల్లి శ్రీనివాస్ ఎలగందుల సంతోష్ జొన్న శ్రీనివాస్ దేవరశెట్టి రమేష్ బండారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## సహస్ర అపార్ట్మెంట్ లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 08 :** మెట్ పల్లి పట్టణంలోని డి ఎస్ టవర్స్ లో గల సహస్ర అపార్ట్మెంట్ లో నాలుగో సంవత్సరం ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన ప్రతి సంవత్సరం పర్యావరణానికి హాని కలుగకుండా వినాయక చవితి అంటే ప్రకృతి తో ముడిపడిన పండగ కాబట్టి గత నాలుగు సంవత్సరాల నుంచి మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో సహస్ర అపార్ట్ మెంట్ ఉత్సవ కమిటీ సభ్యులు ఇనుగుర్తి సత్యనారాయణ భోగ వేణుగోపాల్ బాశెట్టి హరీష్ భీమేష్ అన్నారపు విశాల్ మంచాల శివకుమార్ చకినం శశాంక్ సంకు ఆనంద్ ధూల్ చంద్ భాటియా పురోహితుడు బాలకృష్ణ శర్మ అపార్ట్ మెంట్ లోని మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కొండంత సాయం..

-మొదటిపేజీ తరువాయి

కాస్త ఊపిరిపీల్చుకుంటున్నారు. అయితే.. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంతోమంది సినీ, రాజకీయ ప్రముఖులు ముందుకొచ్చారు. సామాన్య ప్రజలు మొదలుకుని సెలబ్రిటీలు, పలు రంగాల పెద్దలు ముందుకొచ్చి తమకు తోచినంత విరాళంగా ప్రకటించారు. వారు ప్రకటించిన సొమ్ము అంతా చెక్కులు, నేరుగా నగదు, ఆన్‌లైన్ రూపంలో ఇప్పటికే సీఎం సీఎం సహాయ నిధికి అందజేశారు. ఇక 'మేము సైతం' అంటూ తెలంగాణాలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముందుకొచ్చి కొండంత సాయం చేసింది.

కొండంత సాయం..

భారీ వర్షాలతో అతలాకుతలమైన ఖమ్మంను ఆదుకోవడానికి కాంగ్రెస్ కొండంత సాయం చేసింది. వరద బాధితుల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధితుల కోసం రెండు నెలల జీతాన్ని ఇవ్వాలని ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు తమ రెండు నెలల జీతాన్ని సీఎం సహాయనిధికి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలు కార్పోరేషన్ల చైర్మన్లు కూడా ఉన్నారు. వీరంతా తమ రెండు నెలల జీతాన్ని సీఎం సహాయ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. వీరితో పాటు ప్రభుత్వ సలహాదారులు సైతం తమ రెండు నెలలు జీతం ముఖ్యమంత్రి సహాయనిధికి ఇవ్వాలని నిర్ణయించారు. కాంగ్రెస్ నేతలంతా.. సీఎం రేవంత్ రెడ్డి, కొత్త పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్ర, కేంద్ర మంత్రులు ఇలా..!



కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల నిర్ణయం పట్ల సామాన్య ప్రజలు, వరద బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక వరద బాధిత ప్రాంతాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు. మరోవైపు.. సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక సమీక్షలు, సమావేశాలు రద్దు చేసుకుని మరీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు వరద ప్రభావిత ప్రాంతాల్లోనే ఉంటున్నారు. ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఖమ్మంలో పర్యటించగా.. ఆదివారం నాడు మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా పర్యటించారు. వరద బాధితులను కేంద్రం తప్పకుండా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక వచ్చిన వెంటనే పూర్తి నిధులు వస్తాయన్నారు. వరద సాయం విషయంలో కేంద్రానికి వివక్ష లేదని.. స్టేట్ డిజాస్టర్ నిధులతో వరద బాధితులను ఆదుకోవాలన్నారు. మరోసారి తుఫాన్ ముప్పు పొంచి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని కిషన్ రెడ్డి సూచించారు.

# విలువలు దాటితే మేము దాటుతాం..

-మొదటిపేజీ తరువాయి

ఎదుటి వారు విలువలు దాటితే మేము దాటుతాం. అక్రిడిటేషన్ విషయంలో ఈసారి కచ్చితంగా నిబంధనలు ఉంటాయి. జర్నలిస్టులకు పార్లమెంటరీ పార్టీ వ్యవస్థలో చాలా గౌరవ మర్యాదలు ఉంటాయి. ఇక్కడ ఉన్న వారు ఎలా ఉన్నారో ఆలోచన చేయాలి. కొన్ని సందర్భాల్లో చిట్‌చాట్‌లను సైతం ఇంకొకలాగా రాస్తున్నారు. గతంలో గాంధీ భవన్‌లో సన్నిహితంగా మాట్లాడిన మాటలను రికార్డు చేసిన సందర్భాలు ఉన్నాయి. అందుకోసమే జర్నలిస్ట్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి వస్తోంది. ఆరోగ్య శ్రీ కార్డుల విషయంలో ఎవరికి ఎలాంటి అపోహలు అవసరం లేదు" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**11 వందల మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు..**

సమాజంలో జర్నలిస్ట్‌ల సమస్యలను దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆనాడే గుర్తించారని తెలిపారు. 11 వందలమంది జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం సంతోషమని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కొంతమంది బాధ్యతగా వ్యవహరించడం లేదని అన్నారు. రాష్ట్ర విభజన లాంటి అంశాన్నే కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు తమ



ప్రభుత్వంలో త్వరగా పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**రాజకీయాలపై సరైన అభిప్రాయం లేదు..**

జర్నలిస్టులతో ఫైళ్లు తెప్పించుకునే సంస్కృతి తమ ప్రభుత్వ విధానం కాదని చెప్పారు. అది రెగ్యులర్?గా జరిగే ప్రక్రియ అని వివరించారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న దాని పరిష్కారానికి మాత్రమే తాము పని చేస్తామని తేల్చిచెప్పారు. వృత్తి పరమైన గౌరవాన్ని జర్నలిస్టులు పెంచుకోవాలని సూచించారు. ఇప్పటి రాజకీయాలపై సరైన అభిప్రాయం ప్రజల్లో లేదని అన్నారు. రాజకీయాలు, రాజకీయ నాయకులు అన్న ప్రజల్లో చిన్నచూపు ఉందని తెలిపారు. కేవలం కుటుంబ సభ్యుల కోసం పని చేస్తారనే అపవాదు ప్రజల్లో ఉందని విమర్శించారు. గతంలో అసెంబ్లీ సమావేశాలు జరిగినప్పుడు లోపలికి వెళ్లే అవకాశం లేదని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రి కార్యాలయంలోకి వెళ్లే అంశం దేవుడెరుగు అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**గతంలో సెక్రటేరియట్?కు వెళ్లే పరిస్థితి లేదు..**

సిద్ధాంత పరమైన అంశాల కోసం మాత్రమే అప్పట్లో రాజకీయ పార్టీలు, పత్రికలు పెట్టుకున్నాయని గుర్తుచేశారు. దీనికి నిదర్శనం కమ్యూనిస్టు పార్టీలని తెలిపారు. గత ప్రభుత్వంలో సెక్రటేరియట్?కు ప్రజా ప్రతినిధులు కూడా వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. ఈరోజు జర్నలిస్ట్‌లు సైతం సచివాలయంలోకి వెళ్లవచ్చని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**రాద్ధాంతం సృష్టిస్తున్నారు..**

కొంతమంది జర్నలిస్ట్‌లు సెక్రటేరియట్?లో అనవసర రాద్ధాంతం సృష్టిస్తున్నారని ఆరోపణలు చేశారు. అలాంటి జర్నలిస్ట్‌లకు విలువ లేదని స్పష్టం చేశారు. ఎవరిని చూసిన తాము యూట్యూబ్ జర్నలిస్టులమని అంటున్నారని... కొందరు ఇంకేదో జర్నలిస్టులమని చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# మున్నేరు తగ్గుముఖం..
# ఖమ్మం ఊపిరిపీల్చుకో!

ఖమ్మం : ఒకటి కాదు రెండు కాదు పదిరోజులుగా ఖమ్మం ప్రజలను మున్నేరు వణికిస్తున్న సంగతి తెలిసిందే. ఇన్నిరోజులు బిక్కుబిక్కుమంటూ బతికిన ఖమ్మం వాసులు ఇక ఊపిరి పీల్చుకోవచ్చు. మున్నేరు కాస్త తగ్గుముఖం పట్టింది. ఒక్క అడుగు తగ్గి 15 అడుగుల వద్ద నీటి ప్రవాహం కొనసాగుతోంది. శనివారం అర్ధరాత్రి వరకూ మున్నేరు వేగంగా పెరిగిన సంగతి తెలిసిందే. అయితే.. రాత్రి 2 గంటల నుంచి మున్నేరు తగ్గుతూ వస్తోంది. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ఖమ్మం ప్రజల్లో మళ్లీ దడ మొదలైంది. అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం.. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలు, పునరావాస కేంద్రాలకు చేర్చడానికి సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు.. మధిర మండలం చిలుకూరు వద్ద రోడ్డుపైకి కట్టలేరు వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో.. ఖమ్మం నుంచి ఏపీకి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఖమ్మం నగరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించారు. పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఆయన.. వరద బాధితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఆహారం, తాగునీరు, వైద్యసాయంపై ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంత ఖర్చు అయినా సరే వెనకాడబోమని భరోసా ఇచ్చారు.

**ఆదుకుంటాం..**

మరోవైపు.. ఖమ్మం జిల్లా మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. వరదలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపాల్సి ఉందని.. తెలంగాణకు సాయం చేసి.. ఆదుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. 'ఇటువంటి విపత్కర పరిస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలి. కేంద్రం రాష్ట్రం వద్ద అడ్వాన్స్ డిజాస్టర్ ఫండ్ కింద రూ. 1300 కోట్లు పంపించింది. ఇటువంటి పరిస్థితుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలి. వరదపై రాజకీయం చేయడం సరికాదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మున్నేరు వరద బాధితులకు అండగా ఉంటాయి. వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి సాయం అందిస్తాం' అని కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఫ్లైట్‌లో వెళ్లడానికి వాతావరణం అనుకూలించక పోవడంతో ట్రైన్‌లోనే ఖమ్మం వెళ్లిన కిషన్ రెడ్డి.. సుమారు మూడు, నాలుగు గంటలపాటు ఖమ్మం మున్నేరు, పాలేరు నియోజకవర్గంలోని రాకాసి తండలో పర్యటించారు.



**ఒకప్పుడు వేరు..**

మరోవైపు.. ఉమ్మడి ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనేక జిల్లాలు జలమయం అయ్యాయని తెలిపారు. నష్టపోయిన వారికి అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి మొన్న వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఇవాళ మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వచ్చారన్నారు. కేంద్ర బృందం వచ్చి నష్టాన్ని అంచనా వేసి పంపించాలని కిషన్ రెడ్డి సెక్రటరీని ఆదేశించారన్నారు. ఇక్కడ జరిగిన విపత్తుని దేశ విపత్తుగా తీసుకోవాలని కేంద్రాన్ని పొంగులేటి కోరారు. రాజకీయాలు ముఖ్యం కాదని.. ప్రజలను కాపాడటమే ముఖ్యమని కేంద్రం చేయూత అందిస్తోందన్నారు. తెలంగాణ అంటే గతంలో లాగా ధనిక తెలంగాణ కాదని ప్రధాన మంత్రికి తెలియజేశామన్నారు.

## కూల్చి వేతలకు చెక్ పెట్టనుందా?



**హైదరాబాద్ :** హైడ్రాపై మధ్య తరగతి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పెద్దలను వదిలి పేదలపై ఉక్కుపాదం మోపుతుండటం ప్రజలు తీవ్ర ఆగ్రం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి సమాచారం లేకుండా, కనీసం ఇంట్లోని సమాను తీసుకునే సమయం ఇవ్వకుండా ఇండ్లు కూల్చివేస్తుండటంతో పేదలు, మధ్య తరగతి వర్గాల నుంచి వ్యతిరేకత వస్తున్నది. కూల్చివేతలను నిరసిస్తూ పలుచోట్ల పేదలు ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయాన్నికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. ఆల్రెడీ నివాసం ఉంటున్న గృహాలను కూల్చం. కొత్త నిర్మాణాలు మాత్రమే కూలుస్తున్నామని వివరణ ఇచ్చారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న నిర్మాణాలు స్థలాలు ఇకపై కొనవద్దని హైడ్రా సూచించింది. దీంతో ఇక హైడ్రామాకు హైడ్రా చెక్ పెట్టనుందా? అనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. కాగా, నగరంలో మరోసారి హైడ్రా కూల్చి వేతలు మొదలయ్యాయి. మాదాపూర్ సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఇండ్లను హైడ్రా అధికారులు కూల్చేశారు. హైడ్రా కూల్చివేతలపై పేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమను అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. గమనించిన పోలీసులు వారిని అక్కడ నుంచి తరలించే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

## కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు

-మొదటిపేజీ తరువాయి

పెట్టావ్.. చేసిందేమో కేవలం రూ. 17 వేల కోట్లు మాత్రమే. పార్లమెంట్ ఎన్నికల ముందు దేవుడి మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు లోగా రుణమాఫీ పూర్తి చేస్తా అంటివి. ఇవాళ రేషన్ కార్డు నిబంధన పెట్టి.. తల్లికి, పిల్లల మధ్య గొడవ పెడితివి. కుటుంబ బందాల మధ్య చిచ్చు పెట్టినవ్. నీ దరిద్రపు గొట్టు రాజకీయం వల్ల మీ పాలనలో కుటుంబ బంధాలన్నీ కూడా చెడిపోతున్నాయి. కేసీఆర్ పాలనలో తల్లులను పిల్లలు సరిగా చూడడం లేదని 200 ఉన్న పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి కుటుంబ బంధాలను బలోపేతం చేశారు. కానీ నీవు కోతలు పెట్టడానికి రుణమాఫీ డబ్బు తగ్గించడానికి కుటుంబాల మధ్య చిచ్చు పెట్టన చరిత్ర రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ పార్టీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## వరదలపై రాజకీయం సరికాదు

**ఖమ్మం:** మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఖమ్మం నగరంలోని 16వ డివిజన్ దంసాలపురం, తిరుమలాయపాలెం, రాకాసి తండాలో వరదముంపు బాధితులతో కేంద్ర మంత్రి మాట్లాడారు. వీధుల్లో తిరుగుతూ అక్కడి పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు. వరదల్లో కొట్టుకుపోయిన ఇళ్లను పరిశీలించి బాధితులను ఓదార్చారు. నిత్యావసరాల పంపిణీ, పునరావాస కార్యక్రమాలపై ఆరా తీశారు. కిషన్ రెడ్డితోపాటు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రకృతి వైపరిత్యాలు వంటి విపత్కర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలి. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అడ్వాన్స్ డిజాస్టర్ ఫండ్ కింద రూ. 1,300 కోట్లు పంపింది. వరదపై రాజకీయం చేయడం సరికాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్నేరు వరద బాధితులకు అండగా ఉంటాయి. వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ సాయం అందిస్తాం. వర్షాలకు సర్వం కోల్పోయిన వారిని చూస్తుంటే బాధేస్తోంది. రాజకీయాలకు అతీతంగా బాధితులను ఆదుకుందాం. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితుల కోసం సహాయక కార్యక్రమాలు వేగవంతం చేయాలి. తెలంగాణ ప్రభుత్వం నుంచి నివేదిక వచ్చిన తర్వాత కేంద్ర బృందాలు పర్యటించి పంట, పశుసంపద నష్టంపై అంచనాలు తయారు చేస్తారు. అనంతరం బాధితులకు విపత్ మేనేజ్మెంట్ కింద సహాయం చేస్తాం" అని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితోపాటు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఇలాంటి సమయాల్లో పార్టీలన్నీ ప్రజలకు సేవ చేసేందుకు కలిసి ముందుకు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజలకు సేవ చేయడం పక్కనపెట్టి రాజకీయ విమర్శలు చేయడం సరికాదని శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాయని మంత్రి హామీ ఇచ్చారు. బ్యాంకులు తెరిచిన వెంటనే తక్షణ సాయం కింద మున్నేరు వరద బాధితుల అకౌంట్లో నగదు వేస్తామని మంత్రి శ్రీనివాస రెడ్డి చెప్పారు.

## హైడ్రా నోటీసులపై
## మురళీమోహన్ ఫస్ట్ రియాక్షన్..




హైదరాబాద్: జయభేరీ కన్‌స్ట్రక్షన్స్‌కు హైడ్రా నోటీసులు.. గత 24 గంటలుగా ఎటు చూసినా ఇదే చర్చ.. అంతకుమించి రచ్చ!. ఎన్ కన్వెన్షన్ తర్వాత జే కన్‌స్ట్రక్షన్ వంతు వచ్చేసింది..! ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది.. 15 రోజుల్లో నేల మట్టం అంటూ మీడియాలో, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై చిత్ర విచిత్రాలుగా కథనాలు వచ్చాయి కానీ.. 'వాళ్లకు వాళ్లుగా కూల్చితే సరే లేకుంటే మేమే కూల్చేస్తాం' అంటూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. ఎట్టకేలకు హైడ్రా ఇచ్చిన నోటీసులపై టాలీవుడ్ సీనియర్ నటుడు మురళీమోహన్ స్పందించారు.

**మూడు అడుగులే..**

మీడియాలో వస్తున్న వార్తలపై స్పందించిన మురళీమోహన్ తాను ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని క్లారిటీ ఇచ్చుకున్నారు. ' నేను ఆక్రమణలకు పాల్పడలేదు. 33 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నాను. ఏనాడూ ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదు. బఫర్ జోన్‌లో ఉంటే నేనే కూల్చేస్తాను. స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా ఆధికారులు వచ్చారు. బఫర్ జోన్‌లో మూడు అడుగుల మేరకు.. రేకుల షెడ్డు ఉన్నట్టు అధికారులు గుర్తించి నోటీసులు ఇచ్చారు. ఆ రేకుల షెడ్డును మేమే తొలగించేస్తాం.. హైడ్రా రానక్కర్లేదు. రెండ్రోజుల్లో (మంగళవారం లోపు) తాత్కాలిక షెడ్డును తొలగిస్తాం ' అని మురళీ మోహన్ స్పష్టం చేశారు. దీంతో కొన్ని గంటలుగా మురళీ మోహన్‌పై వచ్చిన చిత్ర విచిత్రాలుగా వచ్చిన కథనాలు, విమర్శకులకు చెక్ పెట్టినట్లు అయ్యింది.

**తొలగిస్తే సరే..**

హైడ్రా అధికారులు నోటీసులు ఇచ్చిన తర్వాత ఆ సంస్థ చీఫ్ ఏవీ రంగనాథ్ కూడా స్పందించారు. ' హైదరాబాద్‌లోని నానక్ రామ్‌గూడ రంగలాల్ చెరువులో నటుడు మురళీ మోహన్ జయభేరి కన్‌స్ట్రక్షన్స్ నిర్మాణాలకు నోటీసులు జారీ చేశాం. ఫిర్యాదులు రావడంతో చెరువును పరిశీలించాం. ఆక్రమణ జరిగినట్లుగానే మా పరిశీలనలో తేలింది. వారంలో రోజుల్లో ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నిర్మాణాలను తొలగించేందుకు జయభేరి సంస్థ గడువు కోరారు. ఆక్రమణలు తొలగించకపోతే హైడ్రా కూల్చివేస్తుంది' అని రంగనాథ్ హెచ్చరించారు. ఇదిలా ఉంటే.. సండే అయినా సరే కూల్చుడే అంటూ హైడ్రా నాన్ స్టాప్‌గా, దూకుడు మీద కూల్చివేతలు షురూ చేసింది. ఇవాళ ఒక్కరోజే భారీగా కూల్చివేతలు జరిగాయి. మాదాపూర్, మేడ్చల్ జిల్లా మల్లంపేట్, సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు వద్ద.. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చేస్తోంది. ఇక మాదాపూర్ సున్నం చెరువులో కూడా హైడ్రా కొరడా ఝులిపించింది. సున్నం చెరువు మొత్తం విస్తీర్ణం 26 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న షెడ్డులను భారీ బందోబస్తు మధ్య హైడ్రా కూల్చేసింది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com